క్లుప్తంగా

పాఠశాల సందర్శన



విద్యార్థులకు ప్రశ్నలు వేస్తున్న లక్ష్మీనారాయణ

నరుబుజ్జిలి: విద్యా ప్రమాణాల మరింత మెరుగు కోసం కృషి చేయాలని సర్వశిక్షా ఏఎమ్‌ఓ లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులకు సూచించారు. చిగురువలస ప్రాథమిక పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మూడో తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టి వారి విద్యాప్రమాణాలు తెలుసుకున్నారు. సీఆర్‌ఎంటీ బెండి చిన్నారావు, అధ్యాపకులు ఉన్నారు.

351 మందికి వైద్య సేవలు



రోగులకు మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది

బూర్జ: ఆరోగ్య సురక్ష పథకం ద్వారా 351 మందికి వైద్య సేవలు అందించినట్టు గుత్తావల్లి పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ పి.రోజా చెప్పారు. ఓవీపేట గ్రామ సచివాలయంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. శిబిరానికి వచ్చిన వారికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రోజా మాట్లాడుతూ.. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేసవి నేపథ్యంలో వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. గుత్తావల్లి పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ కె.పద్మ, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, సచివాలయ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం



పోలింగ్ కేంద్రం వద్ద అధికారులకు సూచనలిస్తున్న జేసీ ఎం.నవీన్

పొందూరు: గ్రామాల్లో సమస్యలు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్, ఆమదాలవలస నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం.నవీన్ చెప్పారు. తుంగపేట పోలింగ్ కేంద్రాన్ని శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జేసీతో పాటు తహసీల్దార్ ఎం.పాల్‌కిరణ్, ఎంపీడీవో సీహెచ్ సూర్యనారాయణ, ఎంఈవో రామరాజులు ఉన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జలుమూరు: స్థానిక మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డి.గణేష్ పట్నాయక్ శుక్రవారం తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్నవారు ఆన్‌లైన్‌లో దదఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ఆరో తరగతిలో ప్రవేశాలకు సంబంధించి ఈనెల 21న ప్రవేశ పరీక్ష ఉంటుందని..దరఖాస్తుదారులు హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

ఓటు హక్కుపై అవగాహన



సరుబుజ్జిలి: పెద్దపాలెంలో మానవహారంగా ఏర్పడిన మహిళలు

సరుబుజ్జిలి: ఓటు విలువ ప్రజలు తెలుసుకోవాలని వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ కూన రోజాలత కోరారు. పెద్దపాలెం గ్రామపంచాయతీలో ఓటుహక్కు వినియోగంపై అవగాహన సదస్సు, ర్యాలీని శుక్రవారం చేశారు. పలువురు మహిళలు, వెలుగు సీఎఫ్‌లు పాల్గొన్నారు.

ఆమదాలవలస రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో విలువైన ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని ఏపీఎం పైడి కూర్మారావు అన్నారు. తురకపేట, వెదుళ్లవలస, బొబ్బిలిపేట గ్రామాల్లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. వెలుగు సిబ్బంది, స్వయం శక్తి సంఘాల మహిళలు పాల్గొన్నారు.

పాతపట్నం: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోఆర్డినేటర్ ఎ.నాగరాజు అన్నారు. రెంగుడ, బూర్జగూడ గిరిజన గ్రామాల్లో కొత్తూరు వెలుగు అసోసియేషన్, స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీని నిర్వహించారు.

ఆమదాలవలస: ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు వజ్రాయుధమని, దాన్ని అందరూ వినియోగించాలని మెప్మా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ కె.రాజేష్‌కుమార్ అన్నారు. ఓటు హక్కు చైతన్యంపై (స్వీప్) అవగాహనలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థుల ప్రతిభ

- మెరుగైన మార్కులను సాధించిన కేజీబీవీ, ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు



ఆర్.వసంతకుమారి (బైపీసీ 921 మార్కులు)



జి.రేఖ (బైపీసీ 405 మార్కులు)

హిరమండలం: ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో పలువురు విద్యార్థులు మెరుగైన మార్కులతో ప్రతిభ కనబర్చారు. కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మంచి ఉత్తీర్ణతను సాధించి సత్తాచాటాయి. హిరమండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ద్వితీయ సంవత్సరంలో 57.6 శాతం, ప్రథమ సంవత్సరంలో 70.9శాతం ఉత్తీర్ణత నమోదైంది.ద్వితీయ సంవత్సరంలో 26 మందికి 15 మంది, ప్రథమ సంవత్సరంలో 31 మందికి 22 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో ఆర్.వసంతకుమారి వెయ్యి మార్కులకు 921, ప్రథమ సంవత్సరం బైపీసీలో జి.రేఖ 440కు 405 మార్కులు సాధించినట్టు కేజీబీవీ ప్రత్యేక అధికారి ఎస్.కృష్ణవేణి తెలిపారు.

సరుబుజ్జిలి: తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణరావు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో బొడ్డేపల్లి సాయిరాజ్ ఎంపీసీలో 923, జి.చాందిని బైపీసీలో 951 మార్కులు, ప్రవంతి (బైపీసీ) 840, టి, చంటి (బైపీసీ) 835, వి.తన్ చౌదరి (బైపీసీ) 826 మారులు సాధించారు.



సాయిరాజ్ (923, ఎంపీసీ)



జి.చాందిని (951 బైపీసీ)



ఎ. కావ్య (974-ఎంపీసీ)



కె.ఇందు (964-ఎంపీసీ)



చింతాడ తేజస్వీ (435-బైపీసీ)



వీ.ఝాన్సీ (958-హెచ్ఈసీ)



బీ.సునీత (956-బైపీసీ)



కె.హర్షవర్ధన్ (455-ఎంపీసీ)



ఎం.మృదుల (954ఎంపీసీ)

పొందూరు: మండలంలోని పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కింతలి ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ సంవత్సరంలో 66 మందికి 23 మంది, సెకెండ్ ఇయర్‌లో 100 మందికి 83 మంది ఉత్తీర్ణులైయ్యారు.

లోలుగు కేజీబీవీలో ప్రథమ సంతవ్సరంలో 34కు 29 మంది, ద్వితీయ సంవత్సరంలో 26కు 21 మంది పాసైయ్యారు.

వావిలపల్లిపేట మోడల్ స్కూల్లో మొదటి ఏడాదిలో 79కి 59 మంది, రెండో ఏడాదిలో 60కి 44 మంది ఉత్తీర్ణులైయ్యారు. అదే పాఠశాలలో మృదులకు 954, మాధవికి 952 మార్కులు వచ్చాయి.

పొందూరు సిస్టం కళాశాలలో మొదటి ఏడాదికి గాను కె.హర్షవర్ధన్ 455, ఐ.దేవయాని 427 మార్కులు, కె.మౌనిక 426 మార్కులు సాధించగా, ద్వితీయ ఏడాదిలో ఎ.కావ్య 974, కె.ఇందు 964, వి.ఝాన్సీ 958, బి.సునీత 956 మార్కులు సాధించారు. గోరింట గ్రామానికి చెందిన చింతాడ తేజస్వీ మొదటి ఏడాది బైపీసీలో 435 మార్కులు సాధించింది.

సత్తాచాటిన కరవంజ మోడల్ స్కూల్



గంగు పావని



ఆర్.నవ్య

జలుమూరు: కరవంజ మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో గంగు పావణి 962, ఎంపీసీలో రూపా నవ్యకు 947 వచ్చాయి. మొదటి సంవత్సరం ఎంపీసీలో యాళ్ల జాహ్నవికి 454, వి.సంధ్యకు 453 వచ్చాయి. ద్వితీయ సంవత్సరంలో 75 శాతం, మొదటి సంవత్సరంలో 72 శాతం ఉత్తీర్ణత నమోదైంది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రథమ సంవత్సరంలో సవర గౌతమికి బైపీసీలో 422, చల్ల బాలకృష్ణకు వృత్తి విద్యకోర్సులో 899 మార్కులు వచ్చాయి. వీరిని ప్రిన్సిపాల్స్ గణేష్ పట్నాయక్, డి.వేణుగోపాలరావులు అభినందించారు.

బాలికలదే హవా



వి.మౌనిక (412 మార్కులు)



డి దుర్గా (916 మార్కులు)



పి. ప్రణీత (895 మార్కులు)

సారవకోట: సారవకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో బాలికలే ఉత్తమ ఫలితాలు సాధించారు. 76 మంది ద్వితీయ సంవత్సరం పరీక్ష రాయగా 40 మంది ఉత్తీర్ణలైయ్యారు. వీరిలో ఎంపీసీ గ్రూపులో డి.దుర్గా 916, బైపీసీలో పి.ప్రణీత 895 మార్కులు సాధించి ఆయా గ్రూపులో ప్రతమ స్థానాల్లో నిలిచారు. 59 మంది ప్రథమ సంవత్సరం పరీక్షలు రాయగా వారిలో ఎంపీసీలో జి.అఖిల 373, బైపీసీలో వి మౌనిక 412 మార్కులు సాధించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ సునీల్ కుమార్ తెలిపారు.

సత్తా చాటిన శ్రీరామ

హిరమండలం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 62 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ద్వితీయ ఏడాది ఎంపీసీలో బి.సాయిరాం 756, బైపీసీలో జి.ప్రశాంత్ 810 మార్కులు సాధించారు. అలాగే మెదటి సంవత్సరం ఎంపీసీలో పి.అభిషేక్ 445, బైపీసీలో శైలజ 336, సీఈసీలో కె.పుష్ప 420 మార్కులు సాధించారు. ఒచిచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ పి.ఈ.ఎస్.పట్నాయక్, అధ్యాపకులు అభినందించారు. స్థానిక శ్రీరామ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపీసీలో గొతు జస్మిత్ 927, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో డి.చాందిని 451 మార్కులు దక్కించుకున్నారు. వీరిని కళాశాల డైరెక్టర్ రెడ్డి గోపాలరావు, ప్రిన్సిపాల్ యుగంధర్ అభినందించారు.



అభిషేక్‌ను అభినందిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పట్నాయక్

ఎల్.ఎన్.పేట కేజీబీవీలో..

ఎల్.ఎన్.పేట: మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజీబీవీ)తో పాటు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుకునే బాలికలు సత్తా చాటారు. కేజీబీవీలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంఎల్‌టీ (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) కోర్సులో 38 మంది బాలికలు పరీక్షలు రాయగా 33 మంది ఉత్తీర్ణులైయ్యారని ఎస్ఓ ఎం.వి.అంబిక తెలిపారు. మొదటి సంవత్సరంలో 500 మార్కులకు కె.రమ్య 475, పి.అనుష 465, పి.మేఘన 456 మార్కులు సాధించారు. ఇదే కోర్సులో రెండో సంవత్సరంలో 32 మంది విద్యార్థినులకు గాను 30 మంది ఉత్తీర్ణులైయ్యారు. కె.రాజేశ్వరి 925, ఎ.విజయలక్ష్మి 918, డి.సంతోషి 892 మార్కులు సాధించారు. ఎల్.ఎన్.పేట మండలం లక్ష్మీనర్సుపేట గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మొదటి సంవత్సరంలో 59 మంది పరీక్షలకు హాజరు కాగా 19 మంది ఉత్తీర్ణులైయ్యారు. రెండో సంవత్సరంలో 31 మందికి గాను 15 మంది ఉత్తీర్ణులు అయ్యారని ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు తెలిపారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీ నుంచి ఎన్ తేజేశ్వరి 470 మార్కులకు 458 మార్కులు సాధించిందన్నారు.



కె రాజేశ్వరి (925)



ఎ విజయలక్ష్మి (918)



కె రమ్య (475)



ఎన్ తేజేశ్వరి, (458)

ఆమదాలవలస: ఆమదాలవలస పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ఉత్తమ ఫలితాలు సాధించిన వారిని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు జె.రవికుమార్ అభినందించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో డి.ఆకాష్‌బాబు 438, బైపీసీలో జె.గాయత్రి 416, ఒకేషనల్ గ్రూపు ఎంపీహెచ్‌డబ్ల్యూలో డి.స్వప్న 493 సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో ఎం.పద్మావతి 936, ఎంపీసీలో టి.అనూష 895, ఒకేషనల్ ఎంపీహెచ్‌డబ్ల్యూలో పి.పావణి 949, ఎంఎల్‌టీ గ్రూపులో సీహెచ్ స్వాతి 953 మార్కులు సాధించారు.



డి.ఆకాష్‌బాబు



ఎం.పద్మావతి



టి.అనూష

బూర్జ: బూర్జ మండలంలో నాలుగు ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయి. బూర్జ జూనియర్ కళాశాల నుంచి ప్రథమ సంవత్సరం పరీక్షలకు 62 మంది హాజరవ్వగా 29 మంది, ద్వితీయ సంవత్సరంలో 74 మందికి 54 మంది పాసయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.తవిటినాయుడు తెలిపారు. అలాగే కొల్లివలస కేజీబీవీ నుంచి ప్రథమ సంవత్సరం 30 మందికి 14 మంది, ద్వితీయ సంవత్సరం 29 మందికి 26 మంది పాసైనట్టు ప్రిన్సిపాల్ కె.గాయత్రి చెప్పారు. కొల్లివలస డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం ప్రథమ సంవత్సరంలో 69 మందికి 52 ద్వితీయ సంవత్సరంలో 62 మందికి 53 మంది ఉత్తీర్ణలయ్యారని ప్రిన్సిపాల్ నూక రామకృష్ణ చెప్పారు. ఓ.వి.పేటలోని ఏపీ మోడల్ స్కూల్ నుంచి మొదటి ఏడాది 106 మందికి 59 మంది ద్వితీయ ఏడాదిలో 120 మందికి 106 మంది పాసయ్యారని ప్రిన్సిపాల్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు తెలిపారు.

కొత్తూరు: కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో నేడాడ కావ్యశ్రీ 933, బైపీసీలో లోతుగెడ్డ హరిణి 844, హెచ్ఈసీలో స్వప్నదాస్ 845, సీఈసీలో బెండి అమూల్య 860, వొకేషనల్ ఏఅండ్‌టీలో గొర్లె అరుణకుమార్ 898, మొదటి సంవత్సరం ఎంపీసీలో కొమరాపల్లి సరిత 424, బైపీసీలో కరక అక్షయ 404, సీఈసీలో లావేటి శ్రవంతి 414, హెచ్ఈసీలో గంట చరణ్ 338, ఓఏఎస్‌లో కోదూరు శ్రీహరి 473, ఏఅండ్‌టీలో గొర్లె జ్ఞానేశ్వరి 465 మార్కులు సాధించారు.

పాతపట్నం: పాతపట్నం మండలం ప్రహారాజపాలెంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకులంలో ద్వితీయ సంవత్సరంలో 66 మందికి 58, మొదటి సంవత్సరంలో 62 మందికి 43 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ వి.కృష్ణతార తెలిపారు. రెండవ సంవత్సరం బైపీసీలో కాకర్ల హేమలత 964, ఎంపీసీలో తొగరాన యామిని 906 మార్కులు సాధించింది. మొదటి సంవత్సరం ఎంపీసీలో మంతన జోత్స్న 450 మార్కులు సాధించారు.



కాకర్ల హేమలత (బైపీసీ-964)



పిరియా తేజేశ్వరి



బొజ్జ భార్గవి



కరారి మంజు



బడగల చందన

పోలాకి: ఈదులవలస ప్రభుత్వ ఆదర్శపాఠశాల విద్యార్థులు తమ సత్తాను చాటుకున్నారు. ఫస్ట్ ఇంటర్‌లో 71.7 శాతం, సెకండ్ ఇంటర్‌లో 87.9శాతం ఉత్తీర్ణతసాధించినట్లు ప్రిన్సిపాల్ పి.ప్రవీణ తెలిపారు. ఫస్ట్ ఎంపీసీలో పిరియా తేజేశ్వరి 448, బైపీసీలో బొజ్జ భార్గవి 432, ఎంఈసీలో 448 మార్కులతో రాణించగా, సెకెండ్ ఎంపీసీలో కరారి మంజు 966, బైపీసీలో బడగల చందన 966 మార్కులు తెచ్చుకున్నారు.

నరసన్నపేట విద్యార్థుల సత్తా



నరసన్నపేట: సంపత్ సాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్య ప్రతినిధులు

నరసన్నపేట: ఇంటర్ ఫలితాల్లో నరసన్నపేటకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. సంపత్‌సాయి, శ్రీ విజయం, జ్ఞాన జ్యోతి, పద్మావతి జూనియర్ కళాశాలలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రతిభ చూపారు. సంపత్‌సాయికి చెందిన మొదటి సంవత్సరం విద్యార్థిని పాగోటి దివ్య ఎంపీసీ విభాగంలో 465 మార్కులు, ఇదే కళాశాలకు చెందిన విద్యార్థులు ఎం.వనిత, తర్ర శ్రవంతి, రూపేష్ శర్మలు 464 మార్కులు పొందారు. ద్వితీయ సంవత్సరం కూడా ఈ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. స్థానిక శ్రీ విజయం కళాశాలకు చెందిన విద్యార్థి నేతింటి కిరణ్‌కుమార్ మొదటి ఏడాది ఎంపీసీలో 464 మార్కులు పొందారు. ఈ కళాశాల్లో 62 మంది 400 పైబడి మార్కులు పొందారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సెకెండియర్‌లో 57 శాతం మంది, ఫస్ట్ ఇయర్‌లో 31 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. సెకెండ్ ఇయర్‌లో ఈఈటీ విభాగంలో హేమలత 945 మార్కులు పొందారు. అలాగే మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో వంకల శర్మ 446, రాజేశ్వరి 440, బైపీసీ విభాగంలో సావిత్రి 406 మార్కులు సాధించారు.

విజయం మనదే

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు



మెళియాపుట్టి: జలకలింగుపురంలో ప్రచారంలో నాయకులు

పోలాకి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీదే విజయమని నాయకులు అన్నారు. గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలే తమ పార్టీ అభ్యర్థుల విజయానికి సోపానాలన్నారు. సంక్షేమ ప్రభుత్వానికి మరోసారి మద్దతు పలకాలని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలిస్తేనే జనం గెలిసినట్లవుతుందని నరసన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. తలసముద్రం పంచాయతీలోని దుబ్బకవానిపేట, తలసముద్రం, కొల్లివలస గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కృష్ణదాస్ తమ కుమారులు రామలింగంనాయుడు, కృష్ణచైతన్యతో కలసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నరసన్నపేట నియోజకవర్గంలో భారీమెజార్టీతో మళ్లీమనమే గెలవబోతున్నాం..నోడౌట్ అంటూ పార్టీ శ్రేణులతో చెప్పారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండలపరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు కణితి కృష్ణారావు, నాయకులు భావన వైకుంఠరావు, బెలమాన గడ్డెయ్య, ధర్మాన లక్ష్మణదాస్ పాల్గొన్నారు.



బూర్జ: పాలవలసలో ప్రచారం చేస్తున్న తమ్మినేని చిరంజీవి నాగ్



పోలాకి: ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న కృష్ణచైతన్య



హిరమండలం: పాతహిరమండలంలో ప్రచారం చేస్తున్న ఓంశ్రీకృష్ణ, నాయకులు

గిరిజన పక్షపాతి సీఎం జగన్

కొత్తూరు: గిరిజనుల సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో పట్టం కట్టాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. అడ్డంగి గిరిజన పంచాయతీలోని ఎత్తైన కొండల్లో ఉన్న అడ్డంగి, బాపడగూడ, మూర్తిమానుగూడ, దిగువ మల్లెలుగూడ, పెద్దోడుగూడ, అభలాసింగి గిరిజన గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని గిరిజనులను కోరారు. గిరిజనుల కోసం అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, ప్రచార కార్యదర్శి పంకజదాస్, జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు ఎంపీటీసీ సభ్యురాలు సవర సుశీక, సర్పంచ్ సవర మల్లేసు, ఎంపీటీసీ సభ్యుడు వనము లక్ష్మీనారాయణ, అగతమూడి నాగేశ్వరరావు, సర్పంచ్‌లు యర్లంకి ధర్మారావు, పెదకోట సాధుబాబు, గందవరపు నాగేంద్ర, మాజీ సర్పంచ్ తిర్లింగి కృష్ణమోహన్, లింగం ఉన్నారు.



కొత్తూరు: అభలాసింగిలో గిరిజనులతో మాట్లాడుతున్న రెడ్డి శాంతి



పోలాకి: తలసముద్రం ప్రచారంలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

రాజకీయాలకు అతీతంగా..

బూర్జ: రాజకీయాలకు అతీతంగా..అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ కోరారు. పాలవలస, లక్కుపురం, కొత్తలక్కుపురం, రామన్నపేట, మర్రిపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేసిన ఎమ్మెల్యేగా తమ్మినేని సీతారాం, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, మండల కన్వీనర్ల కోఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, పీఏసీఎస్ చైర్మన్ బగాది నారాయణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకటరావు, స్థానిక సర్పంచ్ జల్లు అంబుజాక్షి పాల్గొన్నారు.

విజయాన్ని ఇవ్వండి

నరసన్నపేట: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి విజయాన్ని అందించాలని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణ చైతన్య కోరారు. చెన్నాపురం, బాడాం పంచాయతీల్లో తన సోదరుడు రామలింగన్నాయుడుతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకుల అబద్ధపు హామీలు నమ్మవద్దని ప్రజలకు కోరారు. ఎంపీగా పేడాడ తిలక్, ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్‌లను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చెన్నాపురం, బాడాంలకు చెందిన నాయకులు బార్ల వేణుగోపాలరావు, మల్ల విశ్వనాథం, కొంక్యాన నర్సింహమూర్తి, డోల గోవిందరావు ఉన్నారు.

మెళియాపుట్టి: జలకలింగుపురం గ్రామంలో పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేగా రెడ్డి శాంతి, ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, నాయకులు బైపోతు ఉదయ్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆదినాయుడు, రెడ్డిక డైరెక్టర్ శశిభూషణరావు, కోఆప్షన్ సభ్యుడు భాస్కరదాస్, పీఏసీఎస్ అధ్యక్షులు బాలరాజు, మండల కన్వీనర్ పల్లి యోగి, నక్క బాబూరావు, జె.కన్నబాబు, పోలాకి జయమునిరావు, పున్నయ్య, యు.రవి పాల్గొన్నారు.

హిరమండలం: ప్రగతికే పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు, ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు ఓంశ్రీకృష్ణ అన్నారు.

పాతహిరమండలంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా రెడ్డి శాంతి, ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. మండల వైఎస్సార్‌సీపీ నాయకులు వెలమల బాలరాజు, వంగపల్లి చిన్నారావు, అల్లు కృష్ణారావు, శంకరరావు, ఎందవ ప్రసాద్, నక్క ఆనందరావు, బి.మురళీ, ఎల్.శ్రీనివాసరావు, మాధవరెడ్డి, టి.తాడు ఉన్నారు.

వలంటీర్ల రాజీనామాలు

ఆమదాలవలస రూరల్: టీడీపీ, జనసేన పార్టీల నాయకుల అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వలంటీర్ల రాజీనామాలు కొనసాగుతున్నాయి. తొగరాం గ్రామ సచివాలయం పరిధికి చెందిన 17 మంది, నిమ్మతొర్లాడ పరిధిలో పది మంది, రామచంద్రాపురం పరిధిలో ఆరుగురు రాజీనామా చేసి సబంధిత పత్రాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు.

సరుబుజ్జిలి: రొట్టవలస గ్రామ సచివాలయానికి చెందిన ఎనిమిది మంది వలంటీర్లు రాజీనామా చేశారు. సచివాలయం కార్యదర్శి గురుగుబెల్లి రాముకు పత్రాలు అందజేశారు.

బూర్జ: అన్నంపేట, టీడీఆర్ రాజుపేట, జంగాలపాడుకు చెందిన 17 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. పత్రాలను పంచాయతీ కార్యదర్శి కె.రాంబాబుకు అందజేశారు.

నరసన్నపేట: దూకులపాడు పంచాయతీకి చెందిన ఏడుగురు వలంటీర్లు రాజీనామా చేసి సర్పంచ్ అశిరినాయుడు ద్వారా రాజీనామా పత్రాలు ఎంపీడీఓకు పంపారు.

ఎల్.ఎన్.పేట: కరకవలస గ్రామ సచివాలయం పరిధిలో పలువురు గ్రామ వలంటీర్లు రాజీనామా చేశారు.

జలుమూరు: రావిపాడుకు చెందిన నలుగురు, కరకవలసలో ఎనిమిది మంది, నగిరికటకంలో పది మంది వలంటీర్లు రాజీనామా చేశారు.

పాతపట్నం: పాతపట్నం గ్రామ సచివాలయం 1, 2, 3 పరిధిలో పనిచేస్తున్న 18 మంది వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. ఈవో టి.కూర్మారావుకు పత్రాలు అందజేశారు.

పోలింగ్ సామగ్రి రాక

నరసన్నపేట: స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి పోలింగ్ సామగ్రి శుక్రవారం చేరింది. ఆర్‌వో రామ్మోహనరావు, తహసీల్దార్ కనకారావు పరిశీలించారు.

విశ్వేశ్వరయ్యకు ఘననివాళి

పాతపట్నం: ప్రముఖ ఇంజినీరు, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 62వ వర్ధంతిని రామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాతపట్నం పీఆర్ డీఈఈ కార్యాలయం ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న విశ్వేశ్వరయ్య విగ్రహానికి పి.రామరాజు, ఇంజినీర్లు కలిసి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు.